Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 211 పేజీలు 8 వెల : 5 ఆదివారం 08 మార్చి 2026








2వ..

# ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర

- ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు
- గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు, ఎగుమతికి అవకాశం
- త్వరలో రివర్స్ మైగ్రేషన్ కూడా సాధ్యమే
- సంతానోత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది
- ఢిల్లీ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు.



- ఎంసీల్ పూత కారణంగా రసాయనాల ఉత్పత్తి
- అవి పాలల్లో కలవడంతో విషపూర్తింగా మార్పు
- ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వెల్లడి

# పాలల్లో విష రసాయనాలు మిళితం

అమరావతి: రాజమండ్రిలో కల్తీ పాల మరణాలపై ఫోరెన్సిక్ ల్యాబ్ సంచలన విషయాలు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురి మరణాలకు సంబంధించిన ల్యాబ్‌ల నుంచి వచ్చిన తుది రిపోర్టును శనివారం అధికారులు వెల్లడించారు. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం.. పాల వ్యాపారి సరఫరా చేసిన పాలలో 'విషపూరిత కెమికల్ కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. రసాయనాలు కలిసిన కల్తీ పాలను తాగడం వల్ల బాధితుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని వారు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణెళిశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం-సీల్ తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా

చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్ధాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. గత నెల 16న ఈ కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన 20 మందిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు.



2వ..

# ఆందోళనకరంగా ఎపి ఆర్థికస్థితి

- తప్పుడు లెక్కలతోతప్పుదోవ పట్టించే యత్నం
- అభివృద్ధికి, ఆదాయ లెక్కలకు పొంతనేదీ
- ఎక్స్ వేదికగా పయ్యావుల కేశవ్‌పై బొత్స ఆగ్రహం

ప్రభుత్వం తరఫున మీరు ఇస్తున్న అంకెలు, గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవీ కావు. ఇవన్నీ చంద్రబాబు కార్యాలయం తయారు చేసిన గణాంకాలు, కాకిలెక్కలు. ఈ గణాంకాలు నిజమైతే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాల్లో కూడా వృద్ధి కనిపించాలి.



2వ..

# తిరుమల లడ్డూపై పదేపదే అవాస్తవాలు

- చంద్రబాబు కుట్ర రాజకీయాలు
- జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే విమర్శలు
- వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి

## నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

రోజువారీ వేతనం 350 నుంచి 550కి పెంపు



2వ..



# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు.



2వ..

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

హైదరాబాద్: మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇవ్వనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళా చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళా శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.




## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

హైదరాబాద్:శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఉూష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

## ఆందోళనకరంగా ఎపి ఆర్థికస్థితి

అమరావతి: ఏపీలో ఆందోళనకరమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, కల్పిత జీఎస్‌డీపీ గణాంకాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రచారం చేస్తున్నారంటూ కాగ్ లెక్కలను మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ బహిర్గతం చేశారు. తప్పుడు లెక్కలపై బొత్స మండిపడ్డారు.ఈ మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ కౌంటరిచ్చారు. మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి.. కాగ్ రిపోర్టు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేయలేక పోతున్నానని చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఈ మేరకు విపక్షనేత బొత్స సత్యనారాయణ ఎక్స్ వేదికగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం ప్రస్తుతం ఒక ఆందోళనకర మైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల్లో అది స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, మీ ప్రభుత్వం కల్పితమైన గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న తప్పుడు అభిప్రాయాన్ని కల్పిస్తోంది. వృద్ధిలో ఈ సంవత్సరం రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో 3వ స్థానంలో ఉందని మీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. అయితే మీ ప్రభుత్వం తరఫున మీరు ఇస్తున్న అంకెలు, గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావు. ఇవన్నీ చంద్రబాబు కార్యాలయం తయారు చేసిన గణాంకాలు, కాకిలెక్కలు. ఈ గణాంకాలు నిజమైతే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాల్లో కూడా వృద్ధి కనిపించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి 9 నెలలకు సంబంధించి విడుదలచేసిన గణాంకాలు చూస్తే ఈ విషయం చాలా స్పష్టంగా వెల్లడి అవుతోంది. మీరు చెప్పుకుంటున్నట్టుగా 'విజనరీ నాయకత్వం' కింద తయారుచేసిన కల్పిత గణాంకాల వల్ల మాత్రమే ఇది సాధ్యమైంది. దీంతోపాటు ఈ ఆర్థిక సంవత్సరపు మొదటి 9 నెలలకు సంబంధించి 23 రాష్ట్రాలకు వచ్చిన ఆదాయాలకు సంబంధించిన ఖాతాలనుకూడా అంఉ అప్‌లోడ్ చేసింది. ఆ రాష్ట్రాలతో పోల్చి చూస్తే పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది. 23 రాష్ట్రాలలో పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో ఉంది ? అంటే కిందనుంచి రెండవ స్థానం. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయం అదే కాలంలో 9.64? పెరిగింది, కానీ ఆంధ్రప్రదేశ్ పన్ను ఆదాయాలు కేవలం 1.97శాతం మాత్రమే పెరిగాయి. కానీ, మీరు ఆర్థిక రంగంలో ఆంధ్రప్రదేశ్ పనితీరు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మించి ఉందని గొప్పలు చెప్పుకుంటున్నారు. బాధ్యత గల విపక్షంగా వాస్తవాలను మేం శాసన మండలిలో ప్రస్తావించినప్పుడు, రాష్ట్రం చూపుతున్న ఈ నిరాశాజనక ఆర్థిక పనితీరుపై ఒక ఆర్థిక మంత్రిగా మీరు ఆత్మపరిశీలన చేసుకోకుండా, మేం సభద్వారా ప్రజలముందు ఉంచిన ఈ గణాంకాలను ఎగతాళి చేస్తూ, వ్యంగ్యంతో వ్యాఖ్యలు చేయడం నిజంగా దురదృష్టకరం. ఇప్పుడు మేము జతపరిచిన అన్ని పత్రాలను మీరు పూర్తిగా పరిశీలించి, మేము చేసిన ఆరోపణలను ఖండించగలరా? అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తిగా మీరు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని పోస్టులో పేర్కొన్నారు.

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు



కరీంనగర్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి ని యొా జ క ర్ వ ం గ ం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు ప ర్య టి ం చా రు . గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

హైదరాబాద్: ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ÷ూష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు.

÷ళిటాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూపై పదేపదే అవాస్తవాలు

అమరావతి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారని చంద్రబాబు పదేపదే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, కెమికల్ కలిపారని దుష్ప్రచారం చేశారు. వైఎస్సార్సీపీని రాజకీయంగా దెబ్బతీయాలని చంద్రబాబు ఎ÷-లాన్. వైఎస్సార్‌సీపీ హయాంలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను తీసుకొచ్చాం. మార్కెట్లో ఫిబ్రవరి 24న కేజీ హెరిటేజ్ నెయ్యి రూ.541 ఉంది. అదే రోజు మార్కెట్‌లో ఇందాపూర్ నెయ్యి రూ.578గా ఉంది. కేజీ అమూల్ నెయ్యిని రూ.525కే ఇస్తున్నారు' అని సజ్జల తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు. వారి తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో కూటమి నేతలు లేనిపోనివన్నీ మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కూటమి నేతలు భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కులాల ప్రస్థావన తీసుకురాకూడదు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కూటమిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాజకీయాల్లో ఉన్నారు.. ప్రజలకు మంచి చేయండి.. అని అన్నారు.

# ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర



న్యూఢిల్లీ:నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు.గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళు తున్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ అల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఏపీలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుండి 2.1కు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మూడో బిడ్డ పుడితే రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు, ప్రతి నెలా రూ. 1,000 అందించాలని నిర్ణయించాం అన్నారు. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై ఆలోచన చేస్తున్నాం. గతంలో భారతదేశంలో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దేశానికి పెద్ద ఆస్తి అని, ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీల వల్ల వస్తున్న మార్పులపై ప్రజల దృక్పథం మారాలని ఆయన పిలుపునిచ్చారు.

## నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాగునీటి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం తీపి కబురు అందించింది. జలవనరుల శాఖలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న 'లస్కర్ల' దశాబ్దాల కష్టాన్ని గుర్తించి.. వారి రోజువారీ వేతనాన్ని భారీగా పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వీరికి అందుతున్న అరకొర వేతనాల స్థానంలో.. గౌరవప్రదమైన జీతభత్యాలను కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జారీ చేసిన జీవో ప్రకారం.. ఇప్పటివరకు లస్కర్లకు చెల్లిస్తున్న రోజువారీ వేతనం రూ.350 నుంచి రూ.550కి పెరిగింది. అంటే ప్రతి రోజూ రూ.200 అదనంగా లబ్ది చేకూరనుంది. నెలకు సగటున లెక్కగడితే.. ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6,000 వరకు అదనపు వేతనం లభిస్తుంది. పెరిగిన జీవన ప్రమాణాలు, నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ రంగమే వెన్నెముకగా ఉన్న రాష్ట్రంలో.. సాగునీటి పంపిణీ వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడేది లస్కర్లే. వీరు సాగునీటి కాలువలు, తూముల ద్వారా పొలాలకు సక్రమంగా నీటిని విడుదల చేయడం.. షట్టర్ల మూసివేత, ఓపెనింగ్ మరియు గేట్ల నిర్వహణను పర్యవేక్షించడం.. కాలువల గట్టుల పటిష్టతను చూడటం, ప్రమాదకరమైన లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం.. ఆఖరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా నిరంతరం పహారా కాయడం వంటి పనులు చేస్తుంటారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వేతన పెంపు డిమాండ్‌ను పరిష్కరించడం ద్వారా.. క్షేత్రస్థాయిలో పని చేసే కార్మికుల్లో మనోధైర్యం పెరగనుంది. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా.. సాగునీటి పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హింసను కోరిన ప్రేమపెళ్లి

ఖమ్మం: వారిద్దరూ ప్రేమించుకున్నారు. ఊరినుంచి పరారై.. పెళ్లి చేసుకున్నారు. ఆ పెళ్లి ఫొటోలను వాట్సాప్ స్టేటస్‌లో పెట్టుకున్నారు. అంతే..ఆ ఫొటోలు, వారి ప్రేమ, పెళ్లి యువకుడి బాబాయిపై ఏకంగా కత్తులు, కర్రలతో దాడిచేసే స్థాయికి తీసుకెళ్లింది. ఆ ప్రేమజంట వివాహానికి పెళ్లికొడుకుకు వరుసకు బాబాయి, పిన్నయ్యే వడిత్య హేమ్లా, బుజ్జి కారణమన్న అనుమానంతో పెళ్లికూతురు తరపువారు హేమ్లా ఇంటికి వచ్చి కత్తులు, కర్రలతో దాడిచేయడంతో కత్తిపోట్లకు గురయ్యాడు. అతడిని గ్రామస్థులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. కూసుమంచి మండలం లోక్యాతండాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలివీ.. లోక్యాతండాలో ఆ గ్రామ ఆచారం ప్రకారం మూడురోజుల పాటు హోళీవేడుకలు జరిగాయి. అందరూ సంబరాల్లో ఉన్నారు. ఈ క్రమంలో తండాకు చెందిన ఓ యువతి, అదేతండాకు చెందిన ఉపేందర్ ప్రేమించుకున్నారు. పెళ్లికి ఇద్దరి కుటుంబసభ్యులు నిరాకరించడంతో ఎలాగైనా పారిపోయి పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకున్నారు. గురువారం అందరూ హోళీ వేడుకల్లో ఉన్న సమయంలో గ్రామం నుంచి వెళ్లిపోయి పెళ్లిచేసుకున్నారు. ఆ ఫొటోలను వాట్సాప్ స్టేటస్‌ల్లో పెట్టుకున్నారు. వాటిని చూసిన గ్రామస్థులు అవాక్కయ్యారు. ఇక తమకూతురు పెళ్లికి.. వరుడికి బాబాయి వరుసైన వడిత్య హేమ్లా, అతడి భార్య బుజ్జి కారణమని అనుమానించి.. యువతి తరుపు బంధువులు హేమ్లా ఇంటిపై దాడికివెళ్లారు. క్రమంలో హేమ్లా కత్తిపోట్లకు గురవడంతో ఖమ్మం తరలించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉంది. వడిత్య బుజ్జి ఫిర్యాదుమేరకు దాడిచేసిన జర్పుల సాయిచరణ్, తేజావత్ నాగేంద్రబాబు, జర్పులహరిదాసు, జర్పుల నాగమణి, జర్పుల మస్తాన్, జర్పుల విజయ, మూడ్ బుజ్జి తదితరులపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని, నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

## కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా ఆటకట్టు

దాడిచేసి పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్: కూకట్‌పల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను శనివారం సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. వ్యభిచార ముఠా నిర్వహిస్తున్న ఇద్దరితో పాటు మరో అయిదు మంది కస్టమర్లను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు మహిళలను రెస్క్యూ చేసినట్లు చెప్పారు. ఓ సమాచారం ఆధారంగా సైబరాబాద్‌కు చెందిన ఏహెచ్‌టీయూ బృందం రెయిడ్ నిర్వహించింది. సుమిత్రానగర్‌లో ఉన్న ఇండ్లపై దాడి నిర్వహించారు. రాకెట్ నడుపుతున్న వారితో పాటు కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కస్టమర్లను ఆకట్టుకుంటున్నట్లు గుర్తించారు. వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూల్ చేస్తున్నట్లు తేల్చారు. భారీ మొత్తంలో డబ్బు వసూల్ చేసినా.. బాధితులకు మాత్రం తక్కువే ఇస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు

# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

### ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత

చెన్నై: మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్ను దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు,

ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# భయభ్రాంతులకు గురిచేసేలా జగన్ యాత్ర

### మందీమార్బలంతో పరామర్శలా: ఎంపి



**అమరావతి:** .ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయని ఎంపీ అప్పలనాయుడు విమర్శించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జోగి రమేష్ ఇంటికి వెళ్తున్నారని అన్నారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన వ్యక్తుల ఇంటికి పరామర్శకు వెళ్తున్నారని మండిపడ్డారు. జగన్ పర్యటనలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని ఎంపీ ధ్వజమెత్తారురాష్ట్రం సుభిక్షంగా ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతుంటే.. దానికి జగన్ ఆటంకం కలిగిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. జగన్ పర్యటనలపై ప్రజలు విసుక్కుంటున్నారని.. వైసీపీ నేతలు బూతు పురాణాలు తగ్గించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్టు జగన్ తన పర్యటనలు చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సమాజానికి మార్గదర్శకంగా రాజకీయ నేతలు ఉండాలని హితవుపలికారు. వైసీపీ నేతలు.. వంగవీటి రంగా కోసం ఎప్పుడైనా విజయవాడలో ఒక్క కార్యక్రమమైనా చేశారా? అని ప్రశ్నించారు. దేశ రాజధాని ఢిల్లీలో తిరుపతి లడ్డూపై చర్చ జరుగుతోందని.. ఎవరైనా లడ్డూ ఇస్తే ఎవరి హయాంలో తయారయ్యిందని అడుగుతున్నారని ఎంపీ పేర్కొన్నారు. కాపులకు, బీసీలకు రక్షణగా ఉన్నది టీడీపీ మాత్రమే అని స్పష్టం చేశారు. తనలాంటి వారిని చట్టసభలకు పంపిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎంపీ అప్పలనాయుడు ప్రశంసించారు.



# మిర్చిరైతులకు మంచి రోజులు

### వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

వరంగల్: మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి
పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

### యధాతథంగా ద్రవ్యపరపతి విధానం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

రాయపూర్: మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ÷ూఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని

# వాట్సాప్ మీ సేవకు ఆదరణ

### 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ మీ సేవ విధానానికి అత్యధిక ప్రజాదరణ లభించిందని సర్కార్ శుక్రవారం వెల్లడించింది. దీంతో ఇప్పటివరకూ 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు అందినట్లు వివరించింది. ఈ వాట్సాప్‌లో 4.5 లక్షల మంది నమోదు చేసుకోగా.. 3.25 లక్షల మంది ఈ సేవలు పొందినట్లు గణాంకాలతో సహా విశదీకరించింది. కాగా, 24 గంటలపాటు 8096958096 వాట్సాప్ నంబర్ ద్వారా సేవలు అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. పది కంటే ఎక్కువ శాఖలకు చెందిన 581 రకాల సేవలను ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చింది. క్యాస్ట్, ఆదాయం, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఈ వాట్సాప్ నెంబర్‌ను అత్యధికంగా వినియోగించినట్లు గుర్తించింది. మీ సేవా స్టేటస్, సర్టిఫికేట్ డౌన్‌లోడ్ అన్నీ వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదే పదే మీ సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా ఈ సేవలు అందిస్తోందని వివరించింది. 2025 నవంబర్ 18వ తేదీన ఈ సేవలను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు. డిజిటల్ అవగాహన లేని వారికీ సులభంగా ఈ సేవలు అందిస్తోంది. అలాగే ఈ వాట్సాప్ మీ సేవ ద్వారా 31 దేవాలయ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దేవుని దర్శనం, వసతితోపాటు సేవలన్నీ ఈ వాట్సాప్‌లోనే బుకింగ్ చేసుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక రానున్న రోజుల్లో 108, 101, 102 ఎమ్జ్గ÷న్సీ సేవలను సైతం ఈ వాట్సాప్ నెంబర్‌కు అనుసంధానం చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకు పైగా ఉన్న మీ సేవా కేంద్రాల్లో రోజుకు 80 వేల నుంచి లక్ష మంది వరకూ సేవలు పొందుతున్నారు. 2023 నవంబర్ 1 నుంచి 2026 జనవరి 31వ తేదీ వరకూ 5.98 కోట్ల లావాదేవీలు జరిగాయని తెలిపింది. వాటి విలువ రూ.3,811 కోట్లు ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# మార్చిలో ప్రారంభానికి సిద్ధమైన సనత్‌నగర్ ఆస్పత్రి

**మంత్రి ఆదేశాలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలన**

**ఫిబ్రవరి 28లోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం**


**ఫిబ్రవరి 12 నుంచి విధుల్లోకి 100 మంది వైద్య సిబ్బంది**

హైదరాబాద్: సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను మార్చిలో ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణాన్ని విస్తృతంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ ప్రతినిధులతో కలిసి అన్ని అంతస్తులలో కొనసాగుతున్న పనులను సమీక్షించారు. ఎమర్జెన్సీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, సెంట్రల్ స్టెరైల్ సర్వీసెస్ విభాగం సిద్ధతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఫిబ్రవరి 28లోగా మిగిలిన అన్ని సివిల్, మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రి అంతటా సైన్‌బోర్డులు వంటి సహాయక వసతులను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈపీసీ పరిధిలోని వైద్య పరికరాలన్నీ ఇప్పటికే అమర్చినట్లు కాంట్రాక్టర్ వెల్లడించగా, మొత్తం 540 వైద్య మరియు అనుబంధ పరికరాల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఆసుపత్రి కార్యకలాపాల ప్రారంభానికి ముందుగా పరికరాల పరీక్షలు, ట్రయల్ రన్స్ నిర్వహించేందుకు వైద్య, సాంకేతిక సిబ్బందిని వెంటనే నియమించాలని వైద్య విద్యా డైరెక్టర్‌ను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుంచి 28 మధ్య తొలి దశలో 100 మంది వైద్య, పారా వైద్య మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. నెలాఖరుకు పూర్తి సిబ్బంది నియామకం పూర్తవుతుందని వెల్లడించారు.మార్చిలో సనత్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి రానుండటంతో, హైదరాబాద్ నగరానికి మరో కీలక ప్రభుత్వ వైద్య సంస్థగా ఇది నిలవనుందని అధికారులు తెలిపారు



# గ్రామసభలో స్టాళ్లను పరిశీలించిన చంద్రబాబు

### గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం



కర్నూలు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో హర్షాతిరేకాలను కలిగించింది. గ్రామసభా ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ హక్కులు, భూ రికార్డుల తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. 'తలసరి ఆదాయం వివరాలన్నీ ముందుగానే నేను చదువుకొని వచ్చాను' అని పేర్కొంటూ, కాకి లెక్కలు కాకుండా కరెక్ట్ డేటా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిరికి సీఎం చంద్రబాబు స్పష్టంగా సూచించారు. అధికారులు సమగ్ర అవగాహనతో, బాధ్యతగా సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన డేటా, స్పష్టమైన విశ్లేషణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బుడగ జంగాల అంశంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించానని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లు మినహా అందే అన్ని ప్రయోజనాలు బుడగ జంగాలకూ అందేలా నిన్ననే సంతకం చేశానని వెల్లడించారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



# ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి

నాగపూర్:మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# హిందువుల వైఖరి మారాలి ధర్మం కోసం పోరాడాలి: పవన్

అమరావతి: మన హిందూ ధర్మాన్ని మనమే రక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి భక్తుడికీ ధర్మాన్ని కాపాడే బాధ్యత ఉందని 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'దేవుళ్లను ఎవరైనా అవమానిస్తే హిందువులు వ్యక్తిగతంగానే బాధపడతారు. ఎవరు చేసిన కర్మ వారే అనుభవిస్తారని భావిస్తారు. హిందువుల్లో ఈ ఉదాసీన వైఖరి మారాలి. కుల, ప్రాంత, భాష విభేదాలున్నా హిందూ ధర్మం ఒక్కటే. హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి. మన ధర్మాన్ని మనమే రక్షించుకోవాలి. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ఎవరికీ వ్యతిరేకం కాదు'

# బయటపడ్డ విగ్రహమూర్తులు : బావి పూడికతీత పనుల్లో సర్పాలకు సంబంధించిన విగ్రహం మూర్తులు బయటపడ్...





## బహిరంగ వేలం పాట

**కౌతాళం ఉత్తేజిత న్యూస్**

:కౌతాళం మండల పరిధిలో గ్రామం నందు పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ ఉరుకుంద వీరన్న స్వామి దేవస్థానంలో నిర్వహించిన బహిరంగ వేలంపాట ద్వారా భారీగా ఆదాయం పెరిగింది ఏడది పాటు భక్తులు సమర్పించిన తలనీలాలు చేసుకునేందుకు ఆన్లైన్లో బహిరంగ వేలం పాటలకు దేవాలయం శాఖ అధికారి వెంకటేశ్వర్లు అధ్వరంలో డిపోటీ కమిషనర్ వాణి పిలుపునిచ్చారు అదేవిధంగా ఉరుకుంద ఉప చైర్మన్ అయ్యప్ప వేలం పాటలో పోటీ పోటీగా పాటదారులు పోలోగనడంతో దేవాలయానికి ఈ ఏడాది రూ 2.07.45000లకు రాజు ఎంటర్ ప్రైజెస్ వారు బహిరంగ వేలం పాట ద్వారా దక్కించుకున్నారు ఆన్లైన్ టెండర్ దారులు నిబంధనల ప్రకారం తమ అధికారులకు సమర్పించుకోవడంతో వాటిని దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం రద్దు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు, శివుడు టెండర్ ఎవరో చేసుకునే లేదన్నారు ఎలాంటి అవాంఛన్య సంఘటనలో జరగకుండా సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## నెహ్రూ నగర్--మూరవకొండ మధ్య బ్రిడ్జి నిర్మాణం కోరిన ఎమ్మెల్యే గిత్త..

**ఉత్తిరిత ప్రతినిధి. నందికొట్కూరు మార్చి 07**

నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య శనివారం విజయవాడలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు.పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామం మరియు పాత మూరవకొండ గ్రామాల మధ్య ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఎచీూా లింక్ ఛానల్పై బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని వివరించారు.

ప్రస్తుతం రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాల్సిందిగా మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం సమర్పించారు.ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఘనంగా ఉద్యమి సభ్యత్వ నమోదు పండుగ

**ఉత్తేజిత న్యూస్ మార్చి 07 సి.బెళగల్**

మండల కేంద్రంలో ఉద్యమి సభ్యత్వం గురించి ప్రజలకు కార్యకర్తలకు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ తరఫున నామినేటెడ్ పదవులు గాని పార్టీలో ఎదగాలంటే జనసేన పార్టీ సభ్యత్వము తప్పనిసరిగా ఉండాలి. జెండా పట్టుకుంటే సరిపోదు. జనసేన సభ్యత్వము తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇలా చేసుకోవడం వలన రోడ్ యాక్సిడెంట్స్ మరణం జరిగిన లేక పాక్షికంగా అవయవాలు కోల్పోయినా ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభిస్తుంది. ఆ కుటుంబముకు ఆసరాగా ఉంటుంది. కావున పార్టీలో కండవ మోస్తూ సభ్యత్వం లేకపోతే నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి తప్పనిసరిగా జనసేన పార్టీ సభ్యత్వం చేసుకుంటే ఆ కుటుంబము లబ్ధి పొందే అవకాశం ఉంది. ప్రతి జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పార్టీ సభ్యత్వం చేసుకోవాలని మండల నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెమర దస్తగిరి, నిమ్మకాయల మద్దిలేటి, వాల్మీకి బాలముని, బాలచంద్ర గోపి తదితర ఉద్యమి సాధకులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ మణికంఠ చాకచక్యం -- ఇళ్ల దొంగతనాల కేసులో ఐదుగురు అరెస్ట్..

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూర్. మార్చి 07**



నంద్యాల జిల్లా పరిధిలో జరిగిన పలు ఇళ్ల దొంగతనాల కేసులను బ్రాహ్మణకొట్కూరు పోలీసులు చేధించారు. నంద్యాల ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయులు, నందికొట్కూరు సర్కిల్ సీఐ పర్యవేక్షణలో బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మణికంఠ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.

ఫిబ్రవరి నెలలో బ్రాహ్మణకొట్కూరు, అల్లూరు గ్రామాలతో పాటు పాణ్యం ప్రాంతాల్లో జరిగిన ఇళ్ల దొంగతనాలకు సంబంధించి మొత్తం ఐదుగురు ముద్దాయిలను పోలీసులు ఈ రోజు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు 22 తులాల వెండి ఆభరణాలు, అర తులం బంగారు ఆభరణాలు అలాగే నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు పంపించారు.

పోలీసుల విచారణలో నిందితులు బ్రాహ్మణకొట్కూరు, అల్లూరు మాత్రమే కాకుండా పాణ్యం మరియు కర్నూలు ప్రాంతాల్లో కూడా ఇళ్ల దొంగతనాలకు పాల్పడ్డట్లు వెల్లడైంది.

రాబోయే వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇతర ఊర్లకు లేదా పట్టణాలకు వెళ్లేటప్పుడు ఇళ్లలోని విలువైన వస్తువులు, ఆభరణాలను సురక్షితంగా లాకర్లలో ఉంచాలని బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ మణికంఠ ప్రజలకు సూచించారు.

# నాగమల్లకుంట గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన -ఎంపిపి

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

బేతంచెర్ల మండల పరిధిలోని నాగమల్లకుంట గ్రామంలో సుమారు 25 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ లికేజ్ కావడంతోప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గ్రామస్తులు త్రాగునీటి సమస్యపై ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,కి తెలపడంతోమండల నిధుల నుండి రూ.2 లక్షల రూపాయలు మంజూరు చేశారు.నిధులతో నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేయడంతోఎంపిపి గ్రామానికి వెళ్లి పైప్ లైన్ ను పరిశీలించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగాగోరుకల్లు నీటిని నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా సరఫరా చేయటం ద్వారా తాగునీటి సమస్య పరిష్కరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ ప్రమీలమ్మ, బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సాధికారతే సమాజ ప్రగతి -- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సందేశం..



**ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూర్ మార్చి 07**

ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తారు. మహిళల హక్కులు, సాధికారత, సమానత్వంపై అవగాహన పెంపొందించేందుకు ఈ దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రముఖులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ మంగవల్లి మాట్లాడుతూ మహిళలు విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

అలాగే ఆర్.ఎం.పీ డాక్టర్ వనజ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆమె పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళల సాధికారతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య -- నియోజకవర్గ అభివృద్ధి పనులపై వినతి.

**ఉత్తేజిత ప్రతినిధి, నందికొట్కూరు, మార్చి 7:**

నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై శాసనసభ్యులు గిత్త జయసూర్య శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను అసెంబ్లీ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ఆయనకు వివరించారు.

కొణిదెల గ్రామ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి స్వంత నిధులతో మంజూరు చేసిన రూ.50 లక్షలతో 90 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ నీటి ట్యాంకు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ట్యాంకు ప్రారంభోత్సవాన్ని మీ చేతుల మీదుగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే కొణిదెల జిల్లా పరిషత్ పాఠశాల నుంచి పగిడ్యాల మండలం లక్ష్మాపురం వరకు 5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, పంచాయతీరాజ్ నిధులతో గ్రామ రహదారి పునరుద్ధరణకు రూ.45 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.

నందికొట్కూరు నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో రహదారులు అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వాన్నంగా మారాయని తెలిపారు. వర్షాల కారణంగా గ్రామీణ రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో రోడ్ల మరమ్మతులు, కొత్త రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు.

అదేవిధంగా కొత్తపల్లి మండలం శివపురం గ్రామం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న కొలనుభారతి సరస్వతి అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు బీటీ రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అభ్యర్థించారు. అలాగే జూపాడు బంగ్లా మండలం పారమంచాల గ్రామం నుంచి మిడ్తూర్ మండలం బరక సంజరాయుడు



వరకు అనుమతులు పొందిన బీటీ రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ నుంచి వస్తున్న అడ్డంకులను తొలగించి పనులు చేపట్టేందుకు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే వినతిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే కొణిదెల గ్రామాన్ని స్వయంగా సందర్శిస్తానని తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పగిడ్యాల మండలం నెహ్రూనగర్--పాత మూరవకొండ గ్రామాల మధ్య రాకపోకలకు కొత్త బ్రిడ్జి నిర్మాణం, నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు హెచ్సీఎన్ఎస్ఎస్ లింక్ ఛానల్పై బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రం సమర్పించారు. రైతులకు ప్రస్తుతం పంట పొలాలకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు



# మహిళా జడ్జికి సీనియర్ల లైంగిక వేధింపులు..

పాల్పడుతున్నారు. నన్ను పురుగు కంటే హీనంగా చూస్తున్నారు. రాత్రి పూట జిల్లా న్యాయమూర్తిని ఒంటరిగా కలవమంటున్నారు.. దీనిపై ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన లేదు' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఆత్మహత్యకు అనుమతి కోరుతూ సీజేఐకి లేఖ
ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తారు. అలాంటింది అక్కడ న్యాయపీఠంపై ఉన్న న్యాయమూర్తికే అన్యాయం జరిగింది. ఆమె తన గోడును వెళ్లబోసుకుంటే ఉన్నత న్యాయస్థానాలు పట్టించుకోలేదు. దీంతో తనకు చావే శరణ్యమని భావించిన ఆమె.. ఆత్మహత్యకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అటు, సీజేఐ కూడా తీవ్రంగా స్పందించి, తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు.
పని ప్రదేశంలో సీనియర్ల నుంచి లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నానని, తనను ఆత్మహత్యకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళా న్యాయమూర్తి.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగంగా లేఖ రాయడం కలకలం రేగుతోంది. ఉత్తర్ ప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్రంగా స్పందించారు. తక్షణమే ఈ వ్యవహారంపై నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.
బాధిత న్యాయమూర్తి రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతోంది. యూపీలోని బాందా జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా సివిల్ జడ్జి తన లేఖలో 'సామాన్యులకు న్యాయం చేసేందుకు న్యాయ వృత్తిలో చేరిన నేను.. ఇప్పుడు అదే న్యాయం కోసం ప్రతి తలుపు తట్టాల్సి వస్తోంది.. గత కొన్ని నెలలుగా జిల్లా న్యాయమూర్తి, ఆయన అనుచరులు నాపై లైంగిక వేధింపులకు

'లైంగిక వేధింపుల అంశాన్ని ఈ ఏడాది జులైలో హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీ దృష్టికి తీసుకెళ్లాను. కానీ, ఎలాంటి ఉపయోగం లేదు. ఈ కేసులో సాక్షులు ఆ జిల్లా న్యాయమూర్తి కింద పనిచేసేవారే.. వాళ్లు తమ బాస్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పగలరని నేను ఎలా నమ్మగలను? అందుకే దర్యాప్తు పూర్తయ్యేంత వరకు సదరు న్యాయమూర్తిని బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశా. కానీ, సెకన్ల వ్యవధిలో నా అభ్యర్థనను తిరస్కరించారు. ఏడాదిన్నరగా నేనో జీవచ్ఛవంలా బతుకుతున్నా.. బతికుండి ప్రయోజనం లేదు.. గౌరవప్రదంగా చనిపోయేందుకు నాకు అనుమతినివ్వండి' అంటూ ఆమె వాపోయారు.
ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీజేఐ దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన జస్టిస్ చంద్రచూడ్ చర్యలు చేపట్టారు. తక్షణమే తనకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం కుర్హేకర్‌ను ఆదేశించారు. దీంతో ఆ మహిళా జడ్జ్ ఫిర్యాదు, దానిపై విచారణకు సంబంధించిన మొత్తం వివరాలను సమర్పించాలని అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కుర్హేకర్ లేఖ రాశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు గురువారం రాత్రి సెక్రటరీ జనరల్ ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. న్యాయమూర్తికే ఇలా జరిగితే.. సామాన్యుల పరిస్థితి ఏంటని మండిపడుతున్నారు.

# 14 దేశాల జాతీయ అవార్డులు అందుకున్న విశ్వగురు!

ప్రధాని నరేంద్ర మోదీ ఛరిష్మా, ఖ్యాతి, ఆయన ఫాలోయింగ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరు మారుమోగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఎన్నో దేశాలు ప్రధాని మోదీని అవార్డులతో సన్మానించాయి. ఈ క్రమంలోనే ఈ పదేళ్లలో 14 దేశాలు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తాజాగా కేంద్రం వెల్లడించింది.
నరేంద్ర మోదీ. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో కూడా ఒక బ్రాండ్. 2014 లో తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ.. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో మరోసారి గెలిచి రెండోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని అటు నరేంద్ర మోదీ, ఇటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధానిగా పాలన సాగించిన ఈ 10 ఏళ్లలో భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఎంతో ఖ్యాతిని గడించారు. ఈ క్రమంలోనే చాలా దేశాలు తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాలను ప్రధాని నరేంద్ర మోదీకి బహూకరించాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి గుర్తింపుగా వివిధ దేశాలు ఆయనకు అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారు. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి 14 దేశాల అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు వెల్లడించింది. విదేశాంగ శాఖ సహాయమంత్రి వి మురళీధరన్ ఒక ప్రశ్నకు సమాధానమి చ్చారు. 2018లో ఐక్యరాజ్యస మితి అత్యున్నత పర్యావరణ అవార్డును ప్రధాని మోదీ అందుకున్నారని మురళీధరన్ వెల్లడించారు.ఇక భారత ప్రధానికి వివిధ దేశాలు అత్యున్నత పురస్కారాలను అందిం చడం అనేది ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో నరేంద్ర మోదీ చూపించిన రాజనీ తిజ్ఞత, నాయకత్వానికి స్పష్టమైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ వేదికపై గ్లోబల్ సౌత్‌కు మద్దతివ్వడం.. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను చేరుకోవడంతో సహా ప్రధానమంత్రి నాయకత్వంలో భారత్ గుర్తింపును ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి వి మురళీధరన్ తెలిపారు.



2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అందుకున్న అవార్డులు- ఇచ్చిన దేశాలు.. 2016 లో ఆఫ్ఘనిస్తాన్ స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డు 2018 ఫిబ్రవరిలో పాలస్తీనా నుంచి గ్రాండ్ కాలర్ పాలస్తీనా.. 2018 అక్టోబర్లో ఐక్యరాజ్యసమితి నుంచి యూఎన్ ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు.. 2019 ఏప్రిల్‌లో యూఏఈ నుంచి ఆర్డర్ ఆఫ్ జాయెద్ 2019 ఏప్రిల్‌లో రష్యా నుంచి ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ.. 2019 జూన్‌లో మాల్దీవులు నుంచి ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ ఇజుద్దీన్.. 2019 ఆగస్ట్‌లో బహ్రెయిన్ నుంచి కింగ్ హమద్ ఆర్డర్ ఆఫ్ ది రినైసెన్స్.. 2020 డిసెంబర్‌లో సంయుక్త రాష్ట్రాలు నుంచి లెజియన్ ఆఫ్ మెరిట్ 2021 డిసెంబర్‌లో భూటాన్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది డ్రాగన్ కింగ్.. 023 మేలో ఫిజీ నుంచి ఆర్డర్ ఆఫ్ ఫిజీ.. 2023 మేలో పాపువా న్యూ గినియా నుంచి ఆర్డర్ ఆఫ్ లోగోహు.. 2023 జూన్‌లో ఈజిప్ట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది నైలు.. 2023 జూలైలో ఫ్రాన్స్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్.. 2023 ఆగస్ట్‌లో గ్రీస్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్

# నిందితులను మళ్లీ పార్లమెంటుకు తీసుకురానున్న పోలీసులు

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉండే పార్లమెంటులోకి దుండగులు చొరబడటం.. ఏకంగా లోక్‌సభలోకే వెళ్లి స్మోక్ దాడి చేయడం.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాం శంగా మారింది. అయితే ఈ ఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు.. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా వైఫల్యాన్ని సీన్ రీక్రియేషన్ చేయాలని భావిస్తున్నారు.
పార్లమెంటుపై బుధవారం జరిగిన దాడి యావత్ దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేసింది. అత్యంత భద్రత గల పార్లమెంటులోకి చొరబడిన ఆగంతకులు స్మోక్ దాడి చేసి నినాదాలు చేయడంతో తీవ్ర భద్రతా ఉల్లంఘన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పార్లమెంటు ఆవరణ, లోక్‌సభలో జరిగిన స్మోక్ దాడిని రీ క్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నారు. అయితే ఘటన జరిగిన రోజే చేయాలని భావించినా అప్పుడు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతుండటంతో భద్రత దృష్ట్యా ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అయితే శని, ఆది వారాల్లో పార్లమెంటు సమావేశాలు లేనందున ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు.
పార్లమెంట్ లోపల, బయట కలర్ స్మోక్ వదిలిన ఘటనకు సంబంధించి.. ఈ దాడికి మాస్టర్ మైండ్‌గా భావిస్తున్న లలిత్ ఝా సహా ఆరుగురు నిందితులను ఇప్పటికే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు సందర్భంగా లలిత్ ఝాను పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇక సాగర్ శర్మ, మనోరంజన్, నీలం కౌర్, అమోల్ షిండే ఢిల్లీ పోలీసుల కస్టడీలో ఉన్నారు. అయితే డిసెంబర్ 13 వ తేదీన పార్లమెంటులో జరిగిన కలర్ స్మోక్ ఘటనను రీక్రియేట్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. లలిత్ ఝాతో పాటు సాగర్ శర్మ, నీలం కౌర్, మనోరంజన్, అమోల్ షిండేలను శని లేదా ఆది వారాల్లో పార్లమెంట్ వద్దకు తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ చేయనున్నట్లు తెలుస్తోంది.
4 అంచెల భద్రత, ఫుల్ బాడీ స్కానర్‌లను తప్పించుకొని నిందితులు కలర్ స్మోక్‌ను లోక్‌సభలోకి ఎలా తీసుకెళ్లరు.. లోక్‌సభలో తమ ప్రణాళికను ఎలా అమలు చేశారనే విషయాలను తెలుసుకునేందుకు ఈ సీన్ రీక్రియేషన్ ఉపయోగపడుతుందని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు పేర్కొన్నారు. అయితే బుధవారమే ఈ సీన్ రీక్రియేషన్ చేపట్టాలని ఢిల్లీ పోలీసులు భావించినప్పటికీ.. సభా కార్యకలాపాలు కొనసాగడం వల్ల అది సాధ్యం కాలేదు. శని, ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశాలు లేకపోవ డంతో ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేపట్టాలని పోలీసులు యోచిస్తున్నరు. ఈ సీన్ రీక్రియేష న్‌తో పాటు నిందితుల నుంచి మరిన్ని విష యాలు రాబట్టేందుకు ఢిల్లీ పోలీసులు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులు.. సోషల్ మీడియాలో పరిచయం చేసుకుని.. గురుగ్రామ్‌లో వారు కలుసుకున్న ఫ్లాట్‌కు తీసుకెళ్లనున్నారు. అయితే పార్లమెంటుపై దాడి చేయడానికి ఆ ఫ్లాట్‌లోనే వారు ప్లాన్ రూపొందించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు నిందితులు గత 15 రోజుల్లో ఎవరెవరికి ఫోన్ చేశారన్న జాబితాను కూడా పోలీసులు తయారు చేశారు. ఆ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారందరికీ ఫోన్లు చేసి విచారించ నున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు కుట్ర పన్నింది ఆరుగురేనా.. లేకా వీరి వెనుక ఇంకె వరైనా పెద్ద వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ ఢిల్లీ పోలీసుల దర్యాప్తు కొనసాగు తోంది.
పార్లమెంటుపై దాడి చేసిన ఘటనలో ముందు ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కుట్రకు మాస్టర్ మైండ్ అని భావిస్తున్న ఆరో నిందితుడు లలిత్ ఝా గురువారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపో యాడు. దీంతో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన నలుగురు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల కస్టడీ విధించింది.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహన కొనుగోలుదారులకు శుభవార్త వినిపించింది. విద్యుత్ వాహనాలు (ఎలక్ట్రిక్ వాహనాలు) కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి పూర్తి పన్ను రాయితీ అందిస్తోంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 అమల్లో ఉన్నంత కాలం విద్యుత్ వాహనాలకు రోడ్ ట్యాక్స్ మినహాయింపు వర్తిస్తుందని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే హైబ్రిడ్ నాలుగు చక్రాల వాహనాలకు మాత్రం ఈ నిర్ణయం వర్తించదని ఏపీ రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలో ఎలక్ట్రికల్ వాహనాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి పన్ను రాయితీ కల్పిస్తున్నారు. ఈ మేరకు రోడ్ ట్యాక్స్ రాయితీ ఇస్తున్నట్లు ఏపీ రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. 2024 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన అనంతరం టీడీపీ కూటమి సర్కారు అనేక పాలసీలు తీసుకువచ్చింది. క్రీడా పాలసీ, నూతన ఇసుక పాలసీ, లిక్కర్ పాలసీ ఇలా అనేక విధానాలను అమల్లోకి తెచ్చారు. సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చింది.



ఈ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ అమలులో ఉన్నంత కాలం ఎలక్ట్రిక్ వాహనాలను మోటారు వాహన పన్ను మినహాయింపు ఉంటుందని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అయితే పూర్తిగా ఎలక్ట్రిక్ ఇంజిన్లు ఉన్న వాహనాలకు మాత్రమే పన్ను రాయితీ ఉంటుందని.. హైబ్రిడ్ నాలుగు చక్రాల వాహనాలకు మాత్రం వర్తించదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. మరోవైపు పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధన వనరుల వాడకం ద్వారా వాతావరణ కాలుష్యంతో పాటుగా ఇంధనాల కొరత తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. అలాగే ప్రజలను పర్యావరణ అనుకూలమైన జీవన విధానానికి మారాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసే వారికి రాయితీలు అందిస్తు న్నారు. ఈ రాయితీల ద్వారా ఈవీల వాడకం పెరుగుతుందని.. దీంతో కర్బన ఉద్గారాల తగ్గుదలతో పాటు ప్రజలకు ఆర్థికంగా కూడా కలిసొస్తుందని భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రజా రవాణా వ్యవస్థలోనూ ఎలక్ట్రిక్ వాహనాల వాడకంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తోంది.ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపడుతోంది.

# ప్రధాని మోదీ యూట్యూబ్ ఆదాయం ఎంతో తెలుసా..

సోషల్ మీడియాలో ప్రధాని మోదీకి ఉండే ఫాలోయింగ్ చూస్తే మైండ్ బ్లాంక్ అవుతుంది. కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు, ఫాలోవర్లు కలిగి ఉన్న ప్రపంచ దేశాల అధినేతల్లో మోదీ ముందువరుసలో ఉంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే తాజాగా ప్రధాని మోదీకి యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎంత ఆదాయం వస్తుందో తెలుసా. అది తెలిస్తే అన్ని కోట్లు వస్తుందా అని మీరు నోరెళ్లబెట్టడం ఖాయం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రాజకీయాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా ప్రధాని మోదీ ఎన్నో రికార్డులను కొల్లగొట్టారు. ఇక ఆయనకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోవర్ల సంఖ్య కోట్లల్లో ఉంటుంది. ప్రధాని ఏదైనా పోస్ట్ పెట్టారంటే చాలు.. అది కోట్లల్లో లైక్‌లు, షేర్లు, కామెంట్లతో వైరల్ అవుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అత్యధిక మంది ఫాలోవర్లు కలిగి ఉన్న రాజకీయ నేతగా ఆయన ముందువరుసలో ఉంటారు. ఇక యూట్యూబ్‌లో ప్రధాని మోదీ ఛానల్‌కు ఎంతమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.. వారి వల్ల ఎంత ఆదాయం వస్తుందో తెలిస్తే షాక్ అవుతారు.
ప్రధాని మోదీకి ఫేస్‌బుక్, ట్విటర్, సహా వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో అకౌంట్లు ఉన్నాయి. అదేవిధంగా ప్రధానమంత్రికి నరేంద్ర మోదీ అనే అధికారిక యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. ఈ ఛానల్ 2007 అక్టోబర్ 26వ తేదీన ప్రారంభించారు. ప్రధాని చేపట్టే అన్ని ప్రాజెక్టు ప్రారంభోత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రధాని మోదీ ఇంటర్వ్యూలతోపాటు ఆయనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఈ ఛానల్‌లో ప్రసారం చేస్తూ ఉంటారు. అయితే ప్రధాని మోదీ ట్యూబ్ ఛానల్‌కు 26.5 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.
ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 20 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్స్ ఉన్న ఏకైక రాజకీయ నేతగా నరేంద్ర మోదీ తొలి స్థానంలో నిలిచారు. అంతేకాకుండా వ్యూస్, లైక్స్ ద్వారా ఈ నరేంద్ర మోదీ ఛానల్ ప్రతినెలా భారీగా ఆదాయాన్ని సంపాదిస్తోంది. ఒక %జఱఎఽ్ఞ% విడుదల చేసిన ఒక రిపోర్ట్ ప్రకారం నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ నెలకు 1.89 లక్షల డాలర్ల నుంచి 5.67 లక్షల డాలర్ల మధ్య ఉంటుందని తేలింది. అంటే మన భారత కరెన్సీలో అక్షరాలా రూ.1.62 కోట్ల నుంచి.. రూ.4.88 కోట్లను నెలకు ఆర్జిస్తున్నారు. ఇక నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ ఇప్పటివరకు 29,272 వీడియోలను అప్‌లోడ్ చేసింది. వాటికి మొత్తంగా 636 కోట్ల వ్యూస్ వచ్చాయి.
ఇక ఈ నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేసిన చాలా వీడియోలు 40 వేల వ్యూస్ దాటుతున్నాయి. సబ్‌స్క్రైబర్ల సంఖ్య కూడా భారీగానే పెరుగుతోంది.



అత్యధిక వ్యూస్ కారణంగా నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ భారీ మొత్తంలో ఆదాయాన్ని సంపాదిస్తోంది. ఈ ఛానల్‌లో ప్రతి వారం సగటున 19 వీడియోలు అప్‌లోడ్ అవుతున్నాయి. మరోవైపు.. నరేంద్ర మోదీకి ఫేస్‌బుక్‌లో 48 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉండగా.. ఇన్‌స్టాగ్రామ్ లో 82.7 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తర్వాత యూట్యూబ్ సబ్‌స్క్రైబర్స్ పరంగా బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనార్ రెండో స్థానంలో ఉన్నారు. జైర్ బోల్సోనార్‌కు 6.4 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉండగా.. మోదీ సబ్‌స్క్రైబర్స్‌తో పోల్చితే ఈ సంఖ్య 4వ వంతు మాత్రమే ఉండటం గమనార్హం.

# పోస్టాఫీస్ అద్భుత పథకం..

ఇందులో ఒకటి నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. ఇక్కడ కనీసం నెలకు రూ. 100 పెట్టుబడితో చేరొచ్చు. గరిష్ట పరిమితి లేదు. మీరు నెలకు రూ. 5 వేలు లేదా రూ. 10 వేలు ఆదా చేయాలనుకుంటున్నారా.? మీరు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పోస్టాఫీస్ పథకాల్లో నెలకు ఇంత మొత్తం ఇన్వెస్ట్ చేయడం ద్వారా మెచ్యూరిటీకి లక్షల్లో రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడ చిన్న మొత్తాల్లో డబ్బులు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీగా రిటర్న్స్ పొందొచ్చు. పోస్టాఫీసు పథకాలు చాలానే ఉన్నప్పటికీ.. అన్నీ వేటికవే ప్రత్యేకతల్ని కలిగి ఉంటాయి. మహిళల కోసం, ఆడపిల్లల కోసం, ఉద్యోగుల కోసం, సీనియర్ సిటిజెన్ల కోసం ఇలా చాలానే పథకాలు ఉన్నాయి. ఇదే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. దీంట్లో ప్రస్తుతం జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉంది. కనీసం రూ. 100 నుంచి ఇందులో పెట్టుబడులు పెట్టొచ్చు. గరిష్ట పరిమితి ఏం లేదు. సింగిల్‌గా లేదా జాయింట్‌గా ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంది. మైనర్ పేరిట గార్డియెన్ అకౌంట్ తెరవొచ్చు. పదేళ్లు పైబడిన వారు సొంతంగా అకౌంట్ తెరవొ చ్చు. ఎన్ని అకౌంట్లు అయినా ఓపెన్ చేయొచ్చు.అయితే ఇక్కడ పెట్టుబడులపై లోన్ కూడా తీసుకోవ చ్చు. అకౌంట్ తెరిచిన మూడేళ్ల తర్వాత ముందస్తుగా అకౌంట్ ఉపసంహరించు కోవచ్చు. ఇక మెచ్యూరిటీ పీరియడ్ ఐదేళ్లుగా ఉంది. అకౌంట్ మెచ్యూరిటీ తర్వాత మరో ఐదేళ్లు పొడిగించు కునే అవకాశం ఉంది. అంటే మొత్తం పది సంవత్సరాలు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఉదాహరణకు మనం ఇందులో నెలకు రూ. 5 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తే.. 6.7 శాతం వడ్డీ రేటు ప్రకారం.. ఐదేళ్లకు మీ పెట్టుబడి రూ. 3 లక్షలు కాగా.. వడ్డీ రూపంలో రూ. 56,830 వస్తుంది. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే అప్పుడు చేతికి రూ. 8,54,272 వస్తుంది. ఇక్కడ వడ్డీతోనే రూ. 2.54 లక్షలు అందుకోవచ్చు. నెలకు 5 వేలు అంటే.. రోజుకు రూ. 166 చొప్పున ఆదా చేస్తే సరిపోతుంది. ఇదే నెలకు రూ. 10 వేలతో చూస్తే.. ఐదేళ్లకు వడ్డీతోనే రూ. 1.13 లక్షలు అందుకోవచ్చు. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే ఇక్కడ రూ. 5 లక్షలకుపైగా వడ్డీ పొందొచ్చు.

# సామాన్యులకు బంపరాఫర్..

ఇంకా దేశంలో క్రమానుగత పెట్టుబడుల్ని మరింత ప్రోత్సహించే దిశగా.. సామాన్య ప్రజలకు అందుబాటులో ఈ పథకాల్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి తెలిపారు. రూ. 250 సిప్ తేనున్నట్లు వెల్లడించారు.
ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దీంట్లో కనీసం రూ. 500 తో సిప్ చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటికీ రూ. 500 అంటే చాలా మందికి, చిన్న చిన్న పనులు చేసుకునే వారికి కష్టంగానే ఉంటుంది. అందుకే ఈ సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను మరింత ప్రోత్సహించేందుకు.. సామాన్య ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి చెప్పారు. ఇందుకోసం త్వరలోనే రూ. 250 సిప్ చేసే వీలు కలుగుతుందని .. వీలైనంత త్వరలోనే దీనిని తీసుకొస్తామని ఆమె గతంలో చెప్పగా మరోసారి పునరుద్ఘాటించారు. అతిత్వరలోనే రూ. 250 సిప్ ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. తక్కువ సిప్‌తో కూడా లాంగ్ రన్‌లో ఎక్కువ రాబడి అందుకునే అవకాశం ఉంటుంది. ఇంకా చిన్న, మధ్య స్థాయి కంపెనీల బోర్డు ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చే సమయం తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు మాధవి పురి.ఇష్యూలకు అనుమతులు ఇచ్చేందుకు సెబీకి 3 నెలల సమయం పడుతుం దని.. టెక్ టూల్స్‌ను మరింత వినియోగించి సమయం తగ్గిస్తామని శుక్రవారం రోజు సెబీకి చెందిన నిర్వహించిన సదస్సులో ఆమె వెల్లడించారు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ సంస్థల కొత్త ఆఫర్లకు కూడా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాక్ మార్కెట్స్ రూ. 14.27 లక్షల కోట్ల మేర సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సమీకరించిన రూ .11.8 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 21 శాతం ఎక్కువని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 నెలల్లో మొత్తం మీద రూ. 10.7 లక్షల కోట్ల వరకు సంస్థలు సమీకరించాయని.. జనవరి- మార్చితో కలిపి రూ. 14.27 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారామె. ఇటీవలి కాలంలో మ్యూచువల్ ఫండ్లలో చాలా మంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. కనీసం రూ. 500 సిప్ చేసే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇలా పెట్టుబడులు పెట్టినా కూడా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందుకునేందుకు అవకాశం ఉంది. ఇక్కడ ప్రధానంగా కాంపౌండింగ్ ఎఫెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది.



# ఘనంగా భట్టి తనయుడి వివాహం

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం వైభవంగా జరిగింది. శంషాబాద్ లో జరిగిన వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారిని అభినందించారు. గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, నటుడు చిరంజీవి తదితర ప్రముఖులు కూడా వివాహ వేడుకకు హాజరయ్యారు. పలువురు మంత్రులు, మాజీమంత్రులు కూడా హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. బంధుమిత్రుల సమక్షంలో భారీ జనసందోహం మధ్య వీరి వివాహం ఘనంగా జరిగింది.







## పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు తీస్తున్నారా?




ఉద్యోగం చేసే అందరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న విషయం తెలిసిందే. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. అయితే దీనిపై కేంద్రం వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లిస్తుంటుంది. మరి చాలా మంది పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు చూస్తుంటారు. అయితే ఈ సమయంలో మీరు చేసే కొన్ని మిస్టేక్స్‌తో ఆ డబ్బులు రాకపోవచ్చు.

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్.. ఉద్యోగం చేసే దాదాపు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఈపీఎఫ్ఓ ఆధ్వర్యంలో ఇది నడుస్తుంది. ఉద్యోగుల వేతనాల్లో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్‌కు బదిలీ అవుతుంది. ఇదే సమయంలో యాజమాన్యం కూడా అంతే మొత్తంలో పీఎఫ్ ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. ఇక పీఎఫ్ ఖాతాలోని నగదుపై వడ్డీ వస్తుంది. కేంద్రం ప్రస్తుతం వార్షికంగా 8.15 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. పీఎఫ్ అకౌంట్లో నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. వేర్వేరు కారణాలతో ఫలానా దానికి ఇంత శాతం అని ఉంటుంది. దీనిని నేరుగా ఈపీఎఫ్ఓ మెంబర్స్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. అయితే మీరు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లతో మీ అప్లికేషన్ తిరస్కరణకు గురికావొచ్చు. అవేంటో చూద్దాం.

మీరు క్లెయిమ్‌లో పేర్కొన్న సమాచారం .. ఈపీఎఫ్ డేటాబేస్‌లో ఉన్న దానితో సరిపోలకపోవచ్చు. అప్పుడు ఆ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది. అందుకే మీరు డీటెయిల్స్ అన్నీ ఎంటర్ చేశాక.. ఒకసారి క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. ఎక్కువగా ఇది పేరు, పుట్టిన తేదీ, జాయినింగ్ తేదీ, సంస్థను వీడే తేదీ, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఇ-కేవైసీ సరిగా లేకపోవడం వంటి కారణాలతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుందని చెప్పొచ్చు. ఈపీఎఫ్ విత్‌డ్రాయల్ క్లెయిమ్ రిజెక్ట్ అయ్యేందుకు కారణాలేంటి? వీటిని ఎలా కరెక్షన్ చేసుకోవాలో చూద్దాం. ఈపీఎఫ్ రికార్డుల్లో ఆధార్ కార్డులో ఉన్న మాదిరి పేరు ఉంటుంది. అది మీరు క్లెయిమ్‌లో సరిగా పేర్కొన్నారో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ మీ పేరులో మిస్టేక్ ఉన్నట్లయితే మీరు జాయింట్ డిక్లరేషన్ సమర్పించాలి. డేట్ ఆఫ్ బర్త్‌లో మిస్‌మ్యాచ్ అయితే కూడా క్లెయిమ్ తిరస్కరిస్తుంది ఈపీఎఫ్ఓ. అప్పుడు ఈపీఎఫ్ఓ రికార్డుల్లో లేదా ఆధార్‌లో ఉన్న మాదిరిగా పుట్టిన తేదీని అప్‌డేట్ చేసుకోవడం మంచిది. ఈపీఎఫ్ఓ రికార్డుల్లో మీ కేవైసీ పూర్తి చేసుకోవాలి. అంటే మీ నో యువర్ కస్టమర్ ప్రాసెస్ పూర్తయితేనే క్లెయిమ్ యాక్సెప్ట్ చేస్తుంది. మీ భాగస్వామి కాకుండా వేరొకరితో కలిసి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ఉన్న పక్షంలోనూ పీఎఫ్ క్లెయిమ్ తిరస్కరణకు గురికావొచ్చు. ఈపీఎఫ్ఓ .. ఇండివిడ్యువల్ బ్యాంక్ అకౌంట్ లేదా మీ జీవిత భాగస్వామితో కలిసి ఉన్న జాయింట్ బ్యాంక్ అకౌంట్లో డబ్బులేస్తుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా సరిగా ఉండాలి. వీటిల్లో బ్యాంక్ అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, బ్యాంక్ పేరు, బ్రాంచ్ డీటెయిల్స్ సరిపోలాలి. విలీనం కారణంగా బ్యాంక్ పేరు లేదాలో ఏదైనా మారితే క్లెయిమ్ చేయకముందే ఈపీఎఫ్ఓ రికార్డుల్లో వాటిని అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో ఈపీఎఫ్ఓ లింక్ చేయని పక్షంలో కూడా క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. అందుకే ఈ ప్రక్రియ కూడా ముందే చేసుకోవడం ఉత్తమం. సంస్థలో చేరిన తేదీ.. సంస్థ నుంచి బయటికి వచ్చిన తేదీ వంటి వివరాలు కూడా సరిగా ఎంటర్ చేయాలి. వీటిల్లో ఏదైనా పొరపాట్లు ఉంటే సదరు సంస్థను సంప్రదించి వివరాలు అప్డేట్ చేసుకోవాలి. విత్‌డ్రాయల్ ఫారం కూడా సరైనది ఎంచుకోవాలి. రాంగ్ అప్లికేషన్ ఫాంతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది.

## 2025లో డబ్బు పరంగా తప్పులు అస్సలు చేయొద్దు..!

కొత్త ఏడాది 2024 మరికొన్ని రోజుల్లోనే ప్రారంభం కానుంది. గత ఏడాదిలోని తప్పులను సరిదిద్దుకుని కొత్త ఏడాదిలో ఆర్థికంగా ముందుగు వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు. అలా మీరు కూడా ఈ కొత్త ఏడాదిలో అస్సలు చేయకూడని 6 తప్పులు ఉన్నాయి.

2023 చివరి నెల అప్పుడే సగం రోజులు అయిపోయాయి. మరో 15 రోజుల్లో 2024 కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. చాలా మంది కొత్త ఏడాదిలో కొత్త లక్ష్యాలు పెట్టుకుంటారు. వాటిని సాధించేందుకు ప్రణాళికలు రచిస్తుంటారు. ఆర్థికంగా గత ఏడాదిలో చేసిన తప్పులను సరిచేసుకుని ముందుకు వెళ్లాలనుకుంటారు. మరి మీరు 2023లో నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాలు చేరుకున్నారా? లేదా? అనేది ఓసారి పరిశీలించుకోండి. ఆర్థిక పరంగా తీసుకున్న నిర్ణయాల్లో మంచి, చెడులు విశ్లేషించుకోండి. అప్పుడే కొత్త ఏడాదిలో ఆర్థిక లక్ష్యాలను అందుకునే అవకాశాలు మెరుగవుతాయి. డబ్బుల విషయంలో 2024లో కచ్చితంగా చెక్ పెట్టాల్సిన ఈ 6 కామన్ ఫైనాన్షియల్ మిస్టేక్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

రుణం తీసుకోవడం అనేది ఎప్పటికీ ఒక భారమే. మీరు ఏదైనా లోన్ తీసుకుని ఉంటే 2024లో దానిని తీర్చేయాలనే లక్ష్యం పెట్టుకోండి. ఆ లోన్ క్లియర్ చేయడం వల్ల నెల వారీ ఆర్థిక భారం నుంచి విముక్తి లభిస్తుంది. సకాలంలో చేసే లోన్ రీపేమెంట్లు మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరుస్తాయి. అది ఒత్తిడిని తగ్గిస్తుంది.

ఇన్సూరెన్స్ విస్మరించడం మంచిది కాదు.. ఇంటి పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే అతనిపై ఆధారపడిన కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఆర్థిక భరోసా కల్పిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ వైద్య ఖర్చులను భర్తీ చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరికీ ఈ రెండూ చాలా కీలకం. ఇప్పటి వరకు ఎలాంటి ఇన్సూరెన్స్ లేకపోతే 2024లో అయినా ఈ పాలసీలు తీసుకోండి.



ట్యాక్స్ ప్లానింగ్‌లో నిర్లక్ష్యం.. ట్యాక్స్‌లు చెల్లించడం ఆలస్యమైనా, గడువులోగా చెల్లించకపోయినా పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ట్యాక్సుకు సంబంధించిన పనులు ముందే ప్లాన్ చేసుకుంటే అవకాశం ఉన్న ట్యాక్స్ సేవింగ్ అవకాశాలను అందుకోవచ్చు. వాయిదా వేయడం వల్ల అవసరమైన దానికంటే ఎక్కువ పన్నులు చెల్లించాల్సి రావచ్చు.

ఎమర్జెన్సీ ఫండ్.. ఒక్కోసారి ఊహించని ఖర్చులు ఎదురవుతుంటాయి. వాటిని తీర్చేందుకు ఎమర్జెన్సీ ఫండ్‌ను తప్పనిసరిగా పక్కన పెట్టుకోవాలి. మెడికల్ బిల్లులు, కారు రిపేర్లు సహా ఉద్యోగం కోల్పోయినప్పుడు ఎమర్జెన్సీ ఫండ్ ఆదుకుంటుంది. అత్యవసర సమయంలో క్రెడిట్ కార్డులు, బ్యాంకు రుణాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. అందుకే 3- 6 నెలల జీవన వ్యయానికి సరిపడా



మొత్తాన్ని ఆదా చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి.

గుడ్డిగా పెట్టుబడి పెట్టవద్దు..

భారీ లాభాలు పొందాలనే ఆశతో ఎలాంటి విషయాలు తెలుసుకోకుండానే గుడ్డిగా పెట్టుబడి పెట్టడం సరైన నిర్ణయం కాదు. దీనికి బదులుగా మీ లక్ష్యాలకు తగ్గట్లు సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ మార్గాలను ఎంపిక చేసుకోవాలి. పదవీ విరమణ కోసం, ఇంటి కొనుగోలు కోసం, పిల్లల ఉన్నత చదువులు.. ఇలాంటి అవసరాలకు ప్రత్యేకంగా మనీ సేవ్ చేయాలనుకుంటే.. టైమ్ లైన్, రిస్క్ టాలరెన్స్‌కు సరిపోయే ఇన్వెస్ట్‌మెంట్‌లను సెలక్ట్ చేసుకోవచ్చు. ఎంత త్వరగా పదవీ విరమణ కోసం పొదుపు చేయడం ప్రారంభిస్తే.. మలి వయసులో ఆర్థికంగా అంతే బలంగా ఉంటారు. చిన్న వయస్సులో ఉన్నప్పటికీ, రిటైర్‌మెంట్ ప్లానింగ్ అస్సలు వాయిదా వేయకండి. ఈ విషయంలో మీరు వేసే ప్రతి చిన్న అడుగు దీర్ఘకాలంలో ఊహించని ఫలితాలను

## 8నుంచి విమెన్ హాకీ కప్ టోర్నమెంట్

అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వెల్లడి


హైదరాబాద్,ఈ నెల 8 నుండి గచ్చిబౌలి హాకీ స్టేడియం లో నిర్వహిస్తున్న ఉమెన్ వరల్డ్ హాకీ కప్ -2026 క్వాలిఫైయింగ్ టోర్నమెంట్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట క్రీడా, యువజన సర్వీసులు, పశు సంవర్ధక, మత్స్య శాఖా మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ చైర్మన్ కె శివ సేనా రెడ్డి, సోని బాల మాయాదేవి, ఇతర క్రీడాధికారులు పాల్గొన్నారు. గ్లోబల్ సిటీగా గుర్తింపు పొందుతున్న హైదరాబాద్ మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌కు

ఆతిథ్యం ఇవ్వబోతోంది. హాకి లో దేశానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ధ్యాన్ చంద్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ హాకీ వరల్డ్ క్వాలి÷ వుమెన్ హాకీ టోర్నమెంట్ 2026 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసాము.మార్చి 8 నుంచి 14 వరకు జరిగే ఈ పోటీలు గచ్చిబౌలిలోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరుగనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో భారత్‌తో పాటు ఆస్ట్రియా, ఇంగ్లాండ్, ఇటలీ, కొరియా, స్కాట్లాండ్, ఉరుగ్వే,వేల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ జట్లు ఇప్పటికే హైదరాబాద్ చేరుకుని, గచ్చిబౌలి లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఆస్ట్రో టర్ఫ్ మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్నాయి. మహిళల వరల్డ్ కప్ హాకీ క్వాలి÷యైర్స్ 2026 కి ఈ పోటీలు కీలకంగామారనున్నాయి. టోర్నమెంట్‌ను లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అన్ని సదుపాయాలను సమకూర్చింది. క్రీడాకారుడు అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గచ్చిబౌలి నందు అంతర్జాతీయ ప్రమాణాలతో ఆస్ట్రోటర్ఫ్ మైదానం, హై సెక్యూరిటీ, ఆధునిక సదుపాయాలు, క్రీడాకారులకు అత్యుత్తమ వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి.ఇప్పటికే ఈ టోర్నమెంట్లో పాల్గొనబోతున్న అన్ని జట్లు హైదరాబాద్‌కు చేరుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఘనంగా స్వాగత సత్కారాలు చేసింది.

## ఫారెన్ టూర్ వెళ్తున్నారా?

విహార యాత్రలకు వెళ్తున్నారా? ఏ దేశం వెళ్లాలి, ఎన్ని రోజులు ఉండాలి అనే అన్ని ఏర్పాట్లూ చేసుకున్నారా? మరి విదేశాల్లో ఏదైనా అనుకోని కష్టం వస్తే ఆదుకునే ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మర్చిపోవద్దు.

ప్రస్తుత రోజుల్లో విదేశీ టూర్లు వెళ్తున్న వారి సంఖ్య పెరిగింది. ఒక్కో సీజన్‌లో ఒక్కో దేశం వెళ్లి సరదాగా గడిపి వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. అనుకున్నదే తడవుగా విమానం ఎక్కేస్తున్నారు. అయితే, విదేశాలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు మెడికల్ ఎమర్జెనీ ఎదురుకావచ్చు. కొన్నిసార్లు తమ విలువైన వస్తువులు పోగొట్టుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకుని, ఆర్థిక నష్టాన్ని ట్రావెల్ ఇన్సూరెన్స్ భర్తీ చేస్తుంది. డిసెంబరు- జనవరి నెలల్లో ఈ ఇన్సూరెన్స్ అవసరం అధికంగా ఉంటుందని పలు నివేదికలు చెబుతున్నాయి. అంతే కాదు కొన్ని దేశాలకు వెళ్లాలంటే ప్రయాణ బీమా తప్పనిసరి కూడా. మరి అలాంటి ముఖ్యమైన ట్రావెల్ ఇన్సూరెన్స్ మర్చిపోవద్దు. మన దేశం నుంచి ప్రతి ఏటా వేలాదిమంది స్టూడెంట్స్, పర్యటకులు, వ్యాపారవేత్తలు విదేశాలకు వెళ్తుంటారు. వారి అవసరాలకు తగ్గట్టుగా ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులో ఉంటాయి. ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎప్పుడైనా రావచ్చు. అందుకు రక్షణ కల్పించే పాలసీ తీసుకోవాలి. అన్ని రకాల చికిత్సలకూ ఇది వర్తించాలి. సాధారణంగా ప్రయాణ బీమా తక్కువ ప్రీమియానికే లభిస్తాయి. ఒకేసారి కుటుంబం మొత్తానికి తీసుకోవచ్చు. ఒకే పాలసీతో ఎన్నో ప్రయాణాలకు ఉపయోగపడే విధంగానూ ఉంటాయి. ఇలాంటి పాలసీలు ముఖ్యంగా వ్యాపారవేత్తలకు సరిపోతాయని చెప్పవచ్చు. ఒకటికి మించి దేశాలకు ప్రయాణించే వారు ఆయా దేశాలన్నింటిలోనూ వర్తించేలా ఒకే పాలసీని తీసుకోవచ్చు.



ఆర్థిక భద్రత.. ప్రయాణాల్లో చాలామందికి ఎదురయ్యే అనుభవం.. సరైన సమయానికి సామగ్రి అందకపోవడం. ఇలాంటి సమయాల్లో ప్రయాణ బీమా వారికి నష్ట పరిహారం అందిస్తుంది. పర్యటకులూ తమ సామగ్రి అందకపోతే.. బీమా కంపెనీ ఇచ్చే పరిహారంతో కొత్త వాటిని కొనుగోలు చేయొచ్చు. విదేశీ ప్రయాణాలే కాకుండా, దేశీయంగా పర్యటించేటప్పు డూ ఈ బీమా పాలసీని కొనుగోలు చేయొచ్చు. ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫాంల ద్వారా ఇన్సూరెన్స్ పాలసీలను సులభంగా కొనుగోలు చేయొచ్చు. ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీకు కావాల్సిన విధంగా పాలసీని ఎంపిక చేసుకోవచ్చు. ప్రయాణ వ్యవధి, ఎంత మొత్తానికి బీమా కావాలి, ప్రయాణం రద్దు, ఆరోగ్య అవసరాల్లాంటివన్నీ పాలసీలో ఉండేలా చూసుకోవాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు ఆయా దేశాల్లోని కొన్ని ఆసుపత్రులతో ఒప్పందం చేసుకొని ఉంటాయి. ఆ జాబితాను ఒకసారి చెక్ చేయాలి. ప్రయాణ బీమా తీసుకునేటప్పుడు మీ పర్యటన రోజులన్నింటికీ వర్తించేలా చూసుకోవాలి. ప్రయాణం ప్రారంభమై ఇంటికి తిరిగి వచ్చేదాకా పాలసీ కొనసాగేలా ఉండాలి. మినహాయింపులు, పరిమితులు ముందే తెలుసుకోవాలి. ముందస్తు వ్యాధుల చికిత్సకు వర్తిస్తుందా లేదా చూసుకోండి. కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు ప్రత్యేక అవసరాలు ఉండొచ్చు. వాటికీ పాలసీ వర్తించేలా చూసుకోవాలి. ఏ క్షణమైనా మీకు సేవలను అందించేలా సహాయ కేంద్రాలు పనిచేస్తాయా? మీరు వెళ్లే ప్రాంతాల్లో ఎన్ని ఆసుపత్రులతో



# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..

ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్పరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి. పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..





శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్చైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది

చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.



పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.



# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయెద్దు



ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు. ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.



అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.






ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.







# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..



కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించడు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.



సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఎట్టకేలకు ఓటిటిలోకి .. భర్తమహాశయులకు విజ్ఞప్తి




మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷–లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷–లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

# ఫాంటసీ టచ్‌తో వృషకర్మ.. గ్లింప్స్ విడుదల

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని

# తమిళ అమ్మాయి కొరియా టూర్..

మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల


మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉంది ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.






# వృషకర్మ ఈవెంట్‌లో కిందపడ్డ నాగచైతన్య

తన కెరీర్లోనే బెస్ట్ సినిమా అన్న దర్శకుడు కార్తీక్ దండు'వృషకర్మ' ఈవెంట్‌లో హీరో నాగచైతన్య పడిపోయారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ఐమ్యాక్స్ పీసీఎక్స్ స్క్రీన్‌లో గురువారం నిర్వహించారు. ఈ వేడుకలో చిత్ర బృందం స్పీచ్ పూర్తయ్యాక మీడియాతో చిట్‌చాట్ కోసం కుర్చీలను వేదికపై తీసుకొచ్చారు. ఓ కుర్చీలో నాగచైతన్య కూర్చోగానే అది ఒక్కసారిగా వంగిపోయింది. దీంతో, చైతన్య వెనక్కిపడిపోయారు. చిత్ర బృందం, అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. చైతన్యకు ఏమైనా దెబ్బ తగిలిందేమోనంటూ కంగారుపడ్డారు. అప్పటికే తేరుకున్న చైతన్య.. పక్కనే ఉన్న దర్శకుడు కార్తీక్ దండు సహాయంతో లేచి మరో కుర్చీలో కూర్చున్నారు. సిబ్బందిపై చైతన్య కాస్త అసహనం వ్యక్తం చేస్తూనే.. వృషకర్మ చిత్రం గురించి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. విరూపాక్ష'తో టాలీవుడ్‌ను వణికించిన దర్శకుడు కార్తీక్ దండు, ఇప్పుడు నాగచైతన్యతో కలిసి 'వృషకర్మ' అనే భారీ మిథికల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో కార్తీక్ తన సినీ ప్రయాణం, అక్కినేని కుటుంబంతో తనకున్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కార్తిక్ మాట్లాడుతూ.. 'ఏ దర్శకుడికైనా తన హీరోకి కెరీర్ బెస్ట్ సినిమా ఇవ్వాలని ఉంటుంది. నేను అక్కినేని నాగచైతన్యకు తన కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమా ఇస్తున్నాను' అని కార్తీక్ దండు ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. అంతేకాకుండా, 'నాకు సినిమాపై ఇష్టం పెరగడానికి కారణం కింగ్ నాగార్జున గారే. ఆయనే నా మొదటి హీరో. అలాంటిది ఈరోజు ఆయన అబ్బాయితో సినిమా చేయడం, అది కూడా ఇంత పెద్ద స్థాయిలో చేయడం నా అదృష్టం' అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు.




# ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

## 19ననే వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్

'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.



# రష్మిక సెకెండ్ ఇన్నింగ్స్ ఎలా ఉండబోతుంది?

మొత్తానికి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఓ ఇంటిదైపోయింది. నటుడు విజయ్ దేవరకొండను ప్రేమ వివాహం చేసుకుని ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టింది. తెలంగాణ ఇంట కోడలవుతానని రష్మిక ఏనాడు ఊహించి ఉండదు. నట జర్నీ లో భాగంగా ఇదంతా అనుకోకుండా జరిగిన ప్రక్రియ. ఏది ఏమైనా ప్రేమించిన చెలికాడుని వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించడం గొప్ప విషయం. నిండు నూరేళ్లు ఆ నవదంపతుల జీవితం సంతోషంగా సాగిపోవాలని ఆశీద్దాం. ఇక రష్మిక కెరీర్ లో సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైనట్లే. ౘాశ్రీంశీ =ముఃస – టాప్ హీరోయిన్ చైర్ ఇంకా ఖాళీగానే? ౘాఃజవతీఅంవఎవత్ ఇకపై తన సినీ ప్రయాణాన్ని ఎంత కొత్తగా ప్లాన్ చేస్తుంది? అన్నది ఆసక్తికరం. భర్త కూడా నటుడే కాబట్టి నటిగా రష్మికు ఎలాంటి కండీషన్లు పెట్టడు అన్నది అంతా భావిస్తున్నది. స్వేచ్ఛగా సినిమాలు చేసుకునే వెసులబాటు రష్మికకు ఉంటుంది. అయితే పాత్రల పరంగా రష్మిక ఎంత సెలక్టివ్ గా ఉంటుంది అన్నది కీలకం. పెళ్లికి ముందు రష్మిక వెండి తెరపై ఎంతో బోల్డ్ గా కనిపించింది. గ్లామర్ పాత్రల పరంగా ఏనాడు వెనకడుగు వేసింది లేదు. పూర్తిగా దర్శకుల హీరోయిన్ గానే పనిచేసింది. బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత అక్కడ సంస్కృతికి చాలా సులభంగా అర్థం చేసుకుంది. ౘాశ్రీంశీ =ముఃస – తోబుట్టువులు తల్లిదండ్రులే వేధించారు.. యూట్యూబర్ సంచలన ఆరోపణలు! అక్కడ సెలబ్రిటీస్ లో మింగిల్ అవ్వడానికి పెద్దగా సమయం తీసుకోలేదు. తనదైన చలాకీ తనంతో నార్త్ హీరోయిన్లతో కలిసి పోయింది. అక్కడ నటించింది కొన్ని సినిమాలే అయినా? ప్రత్యేకమైన ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. అయితే బాలీవుడ్ లో ప్రయాణం ఇప్పుడే మొదలైంది. అక్కడ తాను సాధించాల్సింది ఇంకా చాలానే ఉంది. నటిగా అంతిమంగా బాలీవుడ్ లోనే స్థిరపడాలి అన్నది అమ్మడి డ్రీమ్.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.